క్లుప్తంగా

ఎస్సైగా ప్రసాద్



మహదేవపూర్: మహదేవపూర్ ఎస్సైగా కోట్టే ప్రసాద్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్సై రాజ్‌కుమార్‌ను ఎస్పీ కార్యాలయానికి అటాచ్‌గా అయ్యారు. కాగా, కాటారం రెండవ ఎస్సైగా పనిచేస్తున్న కోట్టే ప్రసాద్‌ను ఇక్కడికి బదిలీపై వచ్చారు.

రేగొండ ఎస్సైగా..



రేగొండ: రేగొండ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా రవికుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై రవికుమార్ భూపాలపల్లి పీసీఆర్ నుంచి రేగొండకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

మొగుళ్లపల్లి ఎస్సైగా..



మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల ఎస్సైగా మాధవ్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై శ్రీధర్‌ను భూపాలపల్లి వీఆర్‌కు అటాచ్ చేశారు. మాధవ్‌గౌడ్ గౌడ్ రేగొండ సెకండ్ ఎస్సైగా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఏఎంసీ పాలకవర్గం రద్దు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని ఆర్‌టీ నం163 ద్వారా రద్దు చేస్తూ వ్యవసాయ సహకార శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి కొత్త పాలకవర్గ నియామకం జరిగేంత వరకు వరంగల్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పాలకుర్తి ప్రసాద్ రావును ఇన్‌చార్జ్‌గా నియమించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని గొర్లవీడు గ్రామంలో కొటం వారి వీధిలో శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గ్రామ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కొటం రాజబాబు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధిపై తీసుకోవాల్సిన అంశాలపై సభ్యులు చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం సభ్యులు కొటం సంజీవ్, రాజు, గణేష్, రాజేష్, రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆరాధన మహోత్సవం



ఏటూరునాగారం: మండల కేంద్రంలోని వీరభద్రుడి ఆలయంలో ఆదివారం భోగి పండుగ సందర్భంగా శ్రీ అభినవ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారి ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని అర్చకులు, చొడేశ్వర్, గంగాధర్, రాజ్‌కుమార్ నిర్వహించారు. ఆరాధన వేడుకలను ప్రత్యేకంగా చేశారు. నిర్వాహకులు బల్ల భద్రయ్య, కూరుకు ప్రవీణ్, రెడ్డి భాస్కర్ తదితరులు భద్రాకాళి వీరభద్రుడి పూజ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై కొబ్బరికాయలను కొట్టి నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో శంకర్, మనోహర్, కిరణ్ పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ

మహాముత్తారం: మండలంలోని బోర్లగూడెం గ్రామానికి చెందిన 10మంది కబడ్డీ క్రీడాకారులకు ఆదివారం బోర్లగూడెం మాజీసర్పంచ్ సుదాటి రజిత సుగుణాకర్ టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



మంగపేట: మండల కేంద్రంలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి ఆలయ ప్రాంగణంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ నూతన కమిటీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్‌గా కోడెల నరేష్, ప్రధాన కార్యదర్శిగా మునిగాల రాకేష్, వైస్ చైర్మన్లుగా పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, కార్యదర్శులుగా బండపెల్లి రవిగౌడ్, ఆత్మకూరి సతీష్, కోశాధికారిగా ముప్పారపు రాజు, కొండపర్తి నగేష్, ప్రచార కార్యదర్శులుగా గగ్గూరి మహేష్, ఎండీ ఇంతియాజ్, మీడియా ఇన్‌చార్జ్‌గా గుగ్గిళ్ల సురేష్, సోషల్‌మీడియా ఇన్‌చార్జ్‌గా కర్రి రాంమ్మోహన్, నూతులకంటి రాకేష్, గౌరవ సలహాదారుగా కోలగట్ల నరేష్‌రెడ్డి, చాద మల్లయ్య, ఎండీ గఫార్‌ఖాన్, ఎస్డీ బాబా, కల్లెబోయిన సురేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



కాళేశ్వరంలో భోగి మంటలు పెడుతున్న యువకులు



టేకుమట్లలో..

వైభవంగా భోగి వేడుకలు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మహిళలు ఆదివారం భోగి పండుగ సందర్భంగా ఇంటి ముందు రంగు రంగులతో ముగ్గులు వేశారు. ఈ రంగుల ముగ్గుల్లో గోబ్బెమలు పెట్టి నవధాన్యాలు పోసి ఎంతో సంతోషంగా గడిపారు. గ్రామాల్లో సంక్రాంతి సకినాల పిండి వంటలు మొదలయ్యాయి.

మల్హర్: మండలంలో భోగి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం తెల్లవారు జాము నుంచే చలిని సైతం లెక్క చేయకుండా మహిళలు రంగు రంగుల ముత్యాల ముగ్గులు వేసి గొబ్బెమ్మలతో అలకరించారు. ఏ ముంగిలి చూసిన రంగులమయంగా కనపడింది. పలువురు తెల్లవారుజామున భోగి మంటల వేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజలు సిరి సంపదలతో తులతూగాలి

భూపాలపల్లి రూరల్: సంక్రాంతి సిరి సంపదలతో ప్రజలు తులతూగాలని ఎస్సై సంధ్యారాణి అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని 5వ, 6వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్‌చార్జ్ ఉడుత మహేందర్ అధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎస్సై సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గుల పోటీల్లో విజేతలైన మహిళలకు ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉడుత సరోజన రాయమల్లు, దాట్ల శ్రీనివాస్, కురిమిల్ల రజిత శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా సెక్రెటరీ శ్రీలత, మాలతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

కాటారం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం మండల ప్రజలు భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇంటిల్లిపాది భోగి మంటలు వేసుకొని ఆహ్లాదంగా గడిపారు. మహిళలు ఇంటి ముందు ముగ్గులు వేసి భోగి గొబ్బెమ్మలు నిలిపారు.

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో భోగి పండుగ సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున భోగి మంటలు వేసి భోగ భాగ్యాలనిచ్చె భోగి పండుగ గొప్పతనాన్ని చాటారు. ఇళ్ల ముందు రంగురంగుల రంగవల్లులు వేసి అందులో గొబ్బెమ్మలను పెట్టి పూజించారు. మహిళలు పండి వంటలు చేయడంతో నిమగ్నమయ్యారు. చిన్నారులు గాలిపటాలు ఎగిరవేశారు.

టేకుమట్ల: మండలంలోని బూర్నపల్లి గ్రామంలో భోగి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామానికి రేనుకుంట్ల సంతోష్-స్వప్న వారి కూతురు ఆరాధ్య జ్ఞాపకర్థం బహుమతులు అందజేశారు. ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, సర్పంచ్ కొండ సర్వేశం, ఎంపీటీసీ పెరుమాండ్ల చంద్రకళమొగిళి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మల్లేష్, రామక్రిష్ణ, సమ్మయ్య, శవ, వెంకటేష్, రాకేష్, రవిందర్, అంజీ, రాజేందర్, తదితరులు పపాల్గొన్నారు.



భూపాలపల్లి రూరల్: విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్సై సంధ్యారాణి



మొగుళ్లపల్లిలో..



కాటారంలో..

క్రీడల్లో గెలుపోటములు సహజం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే

రేగొండ: క్రీడల్లో గెలుపోటములు సహజం సహజమని, ఓడిన వారు నిరాశ చెందకుండా పట్టుదలతో మరోసారి ప్రయత్నం చేయానలి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో ముదిరాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాయంపేట, రేగొండ ఉమ్మడి మండలాల వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్‌కు ఆయన హాజరై మాట్లాడారు. క్రీడలతో మానసికోల్లాసంతో పాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయాని అన్నారు. అనంతరం స్నేహ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు సూరం వీరేందర్, ఓంప్రకాశ్, ఈర్ల శ్యామ్, పట్టెం శంకర్, బండారి దేవేందర్, బోయిని వినోద్, కనకం రమేష్, ప్రేమాజీ, శివాజీ, కరట్లపల్లి రాజేందర్, స్నేహ యూత్ సభ్యులు వినయ్, నవీన్, కృష్ణ, సూర్య, రాజేందర్, ఉదయ్, పవన్, మహిపాల్‌పాల్గొన్నారు.


పరామర్శ..

మండలంలోని జోగయ్యపల్లి గ్రామానికి చెందిన మిడిమిళ్ల దేవెందర్ కుమారుడు తరుణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధితుడిని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పరామర్శించారు.

రోడ్డు పోశారు.. క్యూరింగ్ మరిచారు!



మట్టి రోడ్డు మీద పోస్తున్న సీసీ



పగుళ్లు ఏర్పడ్డ సీసీ రోడ్డు

- సీసీ పోసిన మూడు రోజులకే పగుళ్లు
- అడుగున డస్ట్ పోయకుండా మట్టి మీదనే రోడ్డు నిర్మాణం

గోవిందరావుపేట: పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క తన శాఖ నుంచి రూ.2 కోట్ల 50 లక్షల అభివృద్ధి పనులకు, అంతర్గత సీసీ రోడ్లకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, నాయకులు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని కాంట్రాక్టర్లు, అధికారుల నిర్లక్ష్యానికి సీసీ రోడ్లు మూడు రోజులకే పగుళ్లు ఏర్పడుతున్నాయి. మూడు రోజుల కిందటే చల్వాయి బస్టాండ్ సమీపంలో నిర్మించిన సీసీ రోడ్డు అప్పుడే పగుళ్లు ఏర్పడుతుండడంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. సీసీ రోడ్డు పోసిన ఆరు గంటల తర్వాత క్యూరింగ్ ప్రారంభించాల్సి ఉంటుంది. కాని ఒక్కసారి కూడా వాటర్ పట్టకపోవడంతో సీసీ అంత పగుళ్లు ఏర్పాడ్డాయి. మొదట డస్ట్ పోసి లెవల్ చూసుకున్న తర్వాత సీసీ పోయాలి, కానీ ఈ సీసీ పోస్తున్న కాంట్రాక్టర్ అదేమి పట్టనట్టు మట్టి మీదనే, లెవల్ చూసుకోకుండా పోస్తుండడం, ఇదంతా వర్క్ ఇన్‌స్పెక్టర్ ముందు జరగడం గమనార్హం. ఇది చూసి అక్కడి ప్రజలు కాంట్రాక్టర్‌ను ప్రశ్నిస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ ఎదురూ బెదిరింపులకు దిగడంతో కాసేపు గోడవకు దారి తీసింది. గోడవ సర్దుమనిగిన తర్వాత కాంట్రాక్ట్ పట్టిన వాళ్లు సీసీ పూర్తి చేసుకోని వెళ్లారు.

గోదారంగనాథ స్వామి కల్యాణం



మహదేవపూర్: గోదారంగనాథస్వామి కల్యాణం చేస్తున్న అర్చకులు



భూపాలపల్లి రూరల్: పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర దంపతులు

మహదేవపూర్: మండలంలోని బొమ్మపూర్, ఎలికేశ్వరం గ్రామాల్లో గోదారంగనాథస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమాన్‌నారాయణ జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో మంథరగిరి వేంటేశ్వరస్వామి ఆలయంలో, ఎలికేశ్వరంలోని సీతారామచంద్ర స్వామి ఆలయంలో అర్చకులు నవీన చార్యులు, మైత్రేయిని చార్యులు, శ్రీయాత్పతీ చార్యులు, ప్రహ్లదచార్యుల ఆధ్వర్యంలో గోదారంగానాథుని కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

భూపాలపల్లి రూరల్: ధనుర్మాస వ్రత సమాప్తం, భోగి పర్వదినాన్ని పురస్కరించుకుని మంజూరునగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో, పట్టణంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయలో అంగరంగ వైభవంగాశ్రీ గోదాదేవి అమ్మవారి కల్యాణ వేడుకలు నిర్వహించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో కల్యాణ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి-జ్యోతి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాలనుంచి దర్శణార్థం విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



బండపల్లిలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు



రొయ్యూర్‌లో..

టేకుమట్ల: మండలంలోని బండపల్లి, ఆశిరెడ్డిపల్లిలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రతీ ఇంటికి తిరుగుతూ శ్రీరాముడి ఆలయ ఆహ్వన పత్రికతో పాటు, అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు నామని రాజేందర్, వెలిశెట్టి స్వర్ణలతసురేష్, రామ భక్తులు పాల్గొన్నారు.

గిద్దెముత్తారంలో..

చిట్యాల మండలంలోని గిద్దెముత్తారంలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: మండలంలోని శివాపురం గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలను గ్రామంలోని ప్రజలకు పంపిణీ చేసినట్లు సర్పంచ్ వంకా దేవేందర్ ఆదివారం తెలిపారు. డప్పు సప్పులతో గడపగడపకు వెళ్లి అక్షింతలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్, సింగిరెడ్డి శ్రీరాములు, రేగ నర్సక్క, ధనసరి సూర్య, సప్పిడి శ్రీను, కొత్తపెల్లి వెంకన్న, కందడి సమ్మయ్య, కాసర్ల భాస్కర్, భాష బోయిన శ్రీను, ఉర్లగొండ రమేష్, నరాల రవి, తుమ్మల వాసు, కప్పల వెంకన్న, జైపాల్ రెడ్డి సాగర్, జక్కుల రాములు, పన్నాల సాయి రెడ్డి, విశ్వనాథం, బండి నరేష్ రమేష్, మల్యాల రామచందర్, నాగార్జునసాగర్ తదితరులు పాల్గొన్నారు.



శివాపురంలో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు



ఆశిరెడ్డిపల్లిలో..

రొయ్యూరులో..

మండలంలోని రొయ్యూరు గ్రామంలోని ప్రజలకు అయోధ్య రామయ్య అక్షింతలను అందజేసినట్లు రామాలయ కమిటీ అధ్యక్షుడు కుర్మ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. డప్పుచప్పుళ్లతో గ్రామంలో తిరుగుతూ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం బుచ్చయ్య, కూనూరు రాజేష్, కొండగొర్ల పోశయ్య, కొండగొర్ల తిరుపతి, పెద్ద కృష్ణయ్య, మేషబోయిన పోతరాజు, ములకల శ్రీనివాస్, అల్లంల మహేష్, జాడి లక్ష్మీనారాయణ, నిమ్మల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



గిద్దెముత్తారంలో..

ప్రజా సేవకే అంకితం

ఏటూరునాగారం: ప్రజా సేవకే తను అంకితమని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు చిటమట రఘు అధ్యక్షతన స్థానిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాద్ ఎంపీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారుడిని, కేంద్రం సింగరేణి గనులను ప్రైవేటీకరణ చేయాలనుకున్నప్పుడు కార్మికులతో కలిసి పోరాటం చేసి సింగరేణి గనులను కాపాడుకున్నామన్నారు. కేంద్రం రైతులపై తెచ్చిన నల్ల చట్టాలపై ఢిల్లీలో పోరాడి గెలిచామన్నారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గాల నుంచి గిరిజన కమ్యూనిటీకి చెందిన తనకు అవకాశం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పోగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి ధనసరి అనసూయ సీతక్క కోరుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, ఖలీల్, గౌస్, సత్యానారాయణ, రామనాథం, కోడి గోపాల్, వహీద్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ శంకర్‌నాయక్

చిన్నారులకు భోగిపండ్లు

మంగపేట: తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భోగి పండ్ల వేడుకను ఆదివారం నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా ముఖ్యమైన వేడుక భోగిపండ్ల సంబురం ఒకటి. సంక్రాంతి సంబురాలలో మొదటి రోజు భోగి పండుగ సందర్భంగా సాయంత్రం వారి వారి ఇళ్లలో ఘనంగా నిర్వహించుకున్నారు. 05 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు సాయంత్రం తలంటు స్నానం చేయించి కొత్తదుస్తులతో అలంకరించారు. ఆయా కుటుంబీకుల బంధువులు, ఇరుగు పోరుగు వారి పెద్దలను బక్షగిపండ్ల వేడుకకు ఆహ్వానించారు. వారితో చిన్నారులకు హారతి ఇచ్చి దిష్టి తీయించి గుప్పెడు రేగు పండ్లు, చిల్లరనానేలు, బంతి పూల రెమ్మలను తలమీద పోయించారు. చిన్నారులకు బోగి పండ్లు పోయడం వలన చిన్నారులకు నరదిష్టి, గ్రహపీడ నివారణ కలుగుతుందని నమ్మకం. తలపై రేగుపళ్లను పోయడం వలన శ్రీమన్నారాయణుడి దివ్య ఆశీస్సులు లభిస్తాయని, చెడు దృష్టి తొలిగి పోతుందని భావిస్తారు.



చిన్నారికి భోగిపండ్లు పోస్తున్న మహిళలు

క్రికెట్ టోర్నీలో మీడియా జట్టు విజయం



విజయం సాధించిన మీడియా జట్టు

ములుగు: జిల్లా కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో ములుగు ఎలక్ట్రానిక్ మీడియా జట్టు విజయం సాధించింది. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ మండలంలోని అబ్బాపూర్ పంచాయతీ పరిధి శ్రీరాములపల్లి, ములుగు మీడియా టీం తలపడగా ఘన విజయం సాధించింది. టీం కెప్టెన్ రాజు, వైస్ కెప్టెన్ గాదం దేవేందర్ టీం సభ్యులతో కలిసి గ్రౌండ్‌లో విజయోత్సవ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సినియర్ జర్నలిస్టు సుంకరి సంపత్, బోయినపల్లి శ్రీధర్, బిక్కనూరి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు బానిసకావొద్దు



మాట్లాడుతున్న ఎస్సై రమేష్

వాజేడు: మత్తు పదార్థాలకు ప్రజలు మత్తు పదార్థాలకు బానిసకావొద్దని పేరూరు ఎస్సై రమేష్ అన్నారు. మండల పరిధిలోని అయ్యవారిపేట గ్రామంలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. గంజాయి, డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. అలాగే మైనారిటీలను పిల్లలను పనిలో పెట్టుకోవద్దన్నారు. రైతులు ఛత్తీస్‌గఢ్ నుంచి కూలీలను తీసుకు వస్తున్నారని వారిలో చిన్న పిల్లల్లు లేకుండా చూసుకోవాలన్నారు.

ఆశావర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి

ములుగు రూరల్: పని ఒత్తిడి కారణంగా గుండెపోటుతో మృతి చెందిన ఆశావర్కర్ మండల నిర్మల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆశాల యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండబోయిన రవిగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా పెద్దమ్మగడ్డ పరిధి రాయపుర, సుధానగర్ సబ్ సెంటర్‌లో 16 సంవత్సరాలుగా విధులు నిర్వహించిందని అన్నారు. శనివారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చి అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తీసుకు వెళ్లగా గుండె పోటుతో మృతి చెందిందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.